

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

కరీంనగర్

బుధవారం | నవంబర్ 22, 2023 | www.navatelangana.com

సమస్యలపై నాయకులను నిలదీయాలి

- ఉద్యోగాల పేరుతో కుంభకోణం
- పౌరహక్కుల సంఘం నేతలు
- కరపత్రాల ఆవిష్కరణ

6లో...



వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక దష్టిని సారించాలి

- కరీంనగర్ డీఈఓ సిహెచ్ వీఎస్‌జనార్థనరావు
- రుక్మాపూర్ పాఠశాలలో తనిఖీ

7లో...



అంతుచిక్కని ఓటర్ల నాడి.. అయోమయంలో అభ్యర్థులు







- ఏ పార్టీ కదిపితే ఆ పార్టీకే జైకొడుతున్న జనం
- చొప్పదండి అసెంబ్లీ సెగ్మెంట్‌లో వింత పరిస్థితి
- గెలుపుపై ధీమా.. ప్రచారంపైనే నజర్

నవతెలంగాణ - గంగాధర :

చొప్పదండి శాసనసభ నియోజకవర్గంలో ఓటర్ల నాడి అంతుచిక్కక అభ్యర్థులు అయోమయంలో పడ్డారు. ఎన్నికల షెడ్యూల్‌కు ముందే ఆయా పార్టీల నేతలు, ప్రస్తుత అభ్యర్థులు ప్రచారం సాగిస్తూ ప్రజల్లో తిరుగుతున్నా జనం ఏ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారనే విషయంపై స్పష్టత లేక, రాక వింత పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. చొప్పదండి అసెంబ్లీ సెగ్మెంట్ నుండి 14 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నా ప్రధానంగా బీఆర్‌ఎస్, కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల మధ్యే ప్రధాన పోటీ నెలకొంది. బీఆర్‌ఎస్ నుండి ప్రస్తుత ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, కాంగ్రెస్ నుండి మేడిపల్లి సత్యం, బీజేపీ నుండి బొడిగె శోభ పోటీలో నిలిచి హోరాహోరీ ప్రచారం సాగిస్తున్నారు. చొప్పదండి నియోజకవర్గంలోని గంగాధర, రామడుగు, చొప్పదండి, బోయినిపల్లి, కొడిమ్యాల, మల్యాల మండలాల్లోని ఏ గ్రామానికి ఏ అభ్యర్థి వెళ్లినా ప్రచారపర్వానికి జనం తరలివస్తూ జేజేలు కొడుతున్నారు. దీంతో జనం ఏ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారనే అంశం అంతచిక్కకుండా ఉంది. ఏ ఎండకు ఆ గొడుగు పట్టాలనే నానుడిని అనుసరిస్తున్న జనం ఏ పార్టీ అభ్యర్థి, నాయకులు కదిపితే ఆ పార్టీకే జైకొడుతున్న తీరు ఆయా పార్టీ వర్గాల్లో చర్చానీయాంశంగా మారింది. చొప్పదండి బీఆర్‌ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్ గెలుపే ముఖ్యంగా భావించిన బీఆర్‌ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ గంగాధరను వేదికగా చేసుకుని చొప్పదండి నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభకు హాజరు అయ్యారు. ఈ సభకు చొప్పదండి నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి సుమారు 60 వేల మంది జనం హాజరు అయ్యారు. సీఎం కేసీఆర్ ప్రసంగం, సభకు వచ్చే జనంతో పార్టీ శ్రేణుల్లో కొంత మేరకు జోష్ నిండిన ఓటర్లను ఏ మేరకు ప్రభావితం చేశారనే అంశమే ప్రధానం.

మిగతా 2లో...



ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరూ?

- ఒక్క బస్‌లో లెక్కకు మించిన విద్యార్థుల తరలింపు
- బస్ టాప్‌పైన కూర్చుండి ప్రయాణం

నవతెలంగాణ - తంగళ్ళపల్లి :

ఒకే బస్సులో పరిమితికి మించి విద్యార్థులు తరలిస్తున్న ఆర్టీసీ బస్సు ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరు వహిస్తారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం నుంచి నిత్యం తంగళ్లపల్లి మండలం మండేపల్లి మోడల్ స్కూల్‌కు ఉదయం పాఠశాల సమయానికి వెళ్లే ఆర్టీసీ బస్సులో మంగళవారం దాదాపు 250మందికిపైగా విద్యార్థులు ఒకే బస్సులో ప్రయాణిస్తున్నారు. ఆర్టీసీ అధికారులు నిత్యం విద్యార్థుల కోసం, ప్రయాణికుల కోసం ఉదయం ఒక బస్సు రెండు ట్రిప్పులు మరొక బస్సు ట్రిప్పులు, సాయంత్రం మూడు ట్రిప్పులు బస్సులు నడుపుతున్నారు. కానీ సరిపోవడం లేదు. విద్యార్థులకు పాఠశాల సమయం మించి పోవడంతో విద్యార్థులు ఒకే బస్సులో 220మందికి పైగా వెళుతున్నారు. విద్యార్థులకు పాఠశాల సమయంలో నడపాల్సిన ఆర్టీసీ అధికారులు మొదటి ట్రిప్పు వెళ్లివచ్చిన తర్వాత మరో ట్రిప్పును నడుపుతున్నారు. పాఠశాలకు ఆలస్యం అవుతుందని విద్యార్థులు ఒకే బస్సులో ఇలా వెళుతున్నారు. విద్యార్థులు లెక్కకు మించి, పరిమితికి మించి ఎక్కడంతో బస్సు ఒక పక్కకు వంగిపోయింది. తంగళ్లపల్లి మండల కేంద్రం నుంచి మండేపల్లి గ్రామం మీదుగా టెక్స్‌టైల్ పార్కులో ఉన్న మోడల్ స్కూల్ వద్దకు వెళ్లే దారి మొత్తం మూలమలుపులతో ప్రమాదకరంగా ఉంది. ఏదైనా మూలమలుపు వద్ద విద్యార్థులు కిందపడిపోయే ప్రమాదం ఉంది. ఇలా ప్రయాణించడం భయంగా ఉందని విద్యార్థులు, తల్లిదండ్రులు చెబుతున్నారు. ఈ విషయంపై సిరిసిల్ల ఆర్టీసీ డిపో మేనేజర్ మనోహర్‌ను వివరణ కోరగా సిరిసిల్ల నుంచి మండపల్లి మోడల్ స్కూల్‌కు వెళ్లే రూట్ మ్యాప్‌ను పరిశీలించానని తెలిపారు. ఒకే బస్సులో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించిన ఆ బస్సు డ్రైవర్‌పై చర్యలు తీసుకుంటామన్నారు. అంతేకాకుండా ఆ రూట్‌కు వెళ్లే బస్సుల సమయాలను కూడా మార్పు చేసినట్లు చెప్పారు.



ఎన్నికల్లో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకం

- ఎన్నికల పోలింగ్ పై పూర్తి అవగాహన పెంపొందిచుకోవాలి
- ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

2లో...

అంతుచిక్కని ఓటర్ల నాడి.. అయోమయంలో అభ్యర్థులు







(మొదటి పేజీ తరువాయి)

ప్రచారంలో నువ్వా.. నేనా..

చొప్పదండి శాసనసభ నియోజకవర్గంలోని ఆరు మండలాల్లోని గ్రామాల్లో నువ్వా.. నేనా.. అనే తీరులో ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచారాన్ని సాగిస్తున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్, కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యం, బీజేపీ అభ్యర్థి బొడిగె శోభ ఒకరి కన్నా మరోకరు పోటీ పడుతూ సాగిస్తున్న ప్రచారంతో పల్లెలు వేడెక్కాయి. బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్ తనదైన తీరులో ప్రతి పల్లెను చుడుతూ ఓటర్లను ఆకట్టుకునే విధంగా ప్రచారం సాగిస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యం ఎన్నికల ప్రకటనకు ముందు కొద్ది మంది పార్టీ శ్రేణులతోనే ప్రచారం సాగించిన దిన దినం పెరుగుతున్న చేరికల వల్ల పార్టీకి కొంత బలం చేకూరుతూ వస్తుంది. దీంతో సత్యం ప్రచారంలోనూ ఊపు కనిపిస్తుంది. ఓ టర్మ్ చొప్పదండి ఎమ్మెల్యేగా పని చేసిన బీజేపీ అభ్యర్థి బొడిగె శోభ కూడా నియోజక వర్గంలోని గ్రామ గ్రామాన ఉన్న పరిచయాలు, పార్టీ శ్రేణులు, యువతతో కలిసి ముమ్మరంగా ప్రచారం సాగిస్తుంది.

గెలుపుపై ధీమా.. ప్రచారంపైనే నజర్

గెలుపుపై దీమాలో ఉన్న ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రజలను ఆకట్టుకోవడానికి ప్రచారంపైనే దృష్టి సారించారు. ప్రచారానికి మరో వారం రోజులే గడువు ఉండడంతో ప్రతి పల్లెలోని ప్రజలను కలువాలనే తాపత్రయంలో ఉన్న అభ్యర్థులు దానికి అనుగుణంగా షెడ్యూల్‌ను, ప్రచార సభల నిర్వహణను ఎంచుకుంటూ ముందుకు సాగుతున్నారు. గెలుపు నీదో.. నాదో తేల్చుకుందామనే తీరులో ప్రచార పర్వాన్ని సాగిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్, కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యం ఢీ అంటే ఢీ అంటూ విలేకర్ల సమావేశాలు పెట్టి ఆరోపణలు, ప్రత్యారోపణలకు దిగిన అంశంపై ప్రజల్లో చర్చ కొనసాగుతోంది.

ఎన్నికల్లో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకం

- ఎన్నికల పోలింగ్ పై పూర్తి అవగాహన పెంపొందిచుకోవాలి
- ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



శిక్షణ ఇస్తున్న కలెక్టర్ అనురాగ్ జయంతి

నవతెలంగాణ - సిరిసిల్ల :

ఎన్నికలలో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులది కీలకపాత్ర అని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి అన్నారు. మంగళవారం వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని జేఎన్టీయూ కళాశాలలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ కార్యక్రమం జరుగుతున్న తీరును జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. పోలింగ్ రోజు పోలింగ్ స్టేషన్ లోపల, వెలుపల కార్యకలాపాల నిర్వహణ, ప్రిసైడింగ్ అధికారులు చేయవలసినవి - చేయకూడని అంశాలను కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ ఎన్నికల ఘట్టంలో పోలింగ్ నిర్వహణ రోజు ముఖ్యమైందని, పోలింగ్ దృష్ట్యా చేయాల్సిన అన్ని అంశాలపై ఎన్నికల సంఘం రూపొందించిన హ్యాండ్‌బుక్‌ను ప్రతీ ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు తప్పకుండా చదవడమే కాకుండా, అందులోని అన్ని నియమాలను పాటించాలని కలెక్టర్ సూచించారు. ఎప్పటికప్పుడు ఎన్నికల సంఘం జారీ చేస్తున్న నిబంధనలు, నియమాల ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని, ఎన్నికల పట్ల ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం ఉండవద్దని ఆయన కోరారు. శిక్షణ పొందిన నాటి నుంచి పోలింగ్ ముగిసేంత వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల ప్రిసైడింగ్ అధికారులుగా విధులు నిర్వహించే వారికి అన్ని అంశాల పట్ల పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. ఎన్నికల విధులకు నియమించబడ్డ ఉద్యోగులు ఎలాంటి పార్టీలకు, అభ్యర్థులకు అనుబంధంగా ఉండకూడదని, ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు జాగ్రత్తగా విధులు నిర్వహించాలని సూచించారు. పోలింగ్ ముందు రోజు చేయాల్సిన పనులను చెక్‌లిస్టు తయారు చేసుకొని విధులు నిర్వహించాలనీ చెప్పారు. ముఖ్యంగా ప్రతి పోలింగ్ ఆఫీసర్ తీసుకోవాల్సిన మెటీరియల్, ఈవీఎంల నిర్వహణ, ఓటరు జాబితా మార్క్డ్ కాపీ, పీవో, ఏపీఓ డైరీ, వారి విధులు,పోలింగ్ కేంద్రం బయట ప్రదర్శించాల్సిన సామాగ్రి, పోలింగ్ కేంద్రంలోకి అనుమతించే వారు, మాక్ పోల్, ఈవీఎం, వివి ఫ్యాట్‌లను ఎలా అనుసంధానం చేయాలి వంటి అన్ని విషయాలు ఒకటికి రెండుసార్లు చదువుకోవాలన్నారు. పోలింగ్ నిర్వహణపై సిబ్బందికి ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ట్రైనర్‌లకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిబ్బంది సందేశాలను నివత్తి చేశారు.

ఫెలిసిటేషన్ కేంద్రాల పరిశీలన

ఫారం-12 ద్వారా పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకునీ ఎన్నికల పోలింగ్ శిక్షణకు వచ్చిన పిఓ ఏపీవో ఓపిఓ సిబ్బందికి అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లోని జేఎన్టీయూ కళాశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫెలిసిటేషన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల సంఘం నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ పోస్టల్ బ్యాలెట్ ఫెలిసిటేషన్ కేంద్రాలలో సిబ్బంది ఓటు హక్కును వినియో గించుకునేలా చూడాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట రిటర్నింగ్ అధికారి మధు సూదన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.గంగయ్య, తహసీల్దార్ మహేష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ

3

రాజన్న సిరిసిల్ల

బుధవారం | నవంబర్ 22, 2023 | www.navatelangana.com

వేములవాడలో 26న సీఎం బహిరంగ సభ

ఏర్పాట్లు పరిశీలించిన బోయినపల్లి వినోద్ కుమార్



నవతెలంగాణ - వేములవాడ : అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఈనెల 26న వేములవాడలో జరగనున్న బహిరంగ సభ సభాస్థలిని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి మంగళవారం పరిశీలించారు. వేములవాడ పట్టణంలోని కోర్టు ప్రాంతంలోని బాలనగర్‌లో ఉన్న ఖాళీ ప్రదేశంలో సీఎం కేసీఆర్ బహిరంగ సభ కోసం స్థలాన్ని వినోద్ కుమార్ పరిశీలించారు. సభా ప్రాంగణంతోపాటు హెలిప్యాడ్‌ను పార్కింగ్ స్థలాలను వినోద్ కుమార్ పరిశీలించారు. వేములవాడ నియోజకవర్గం వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలను దష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ అధికారులతో వినోద్ కుమార్ చర్చించారు. వారి వెంట బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాఘవ రెడ్డి, మార్క్ ఫెడ్ డైరెక్టర్ బండ నర్సయ్య, కౌన్సిలర్లు నిమ్మ శెట్టి విజయ్, మారం కుమార్, యాచమనేని శ్రీనివాసరావు, రాము, తిరుపతి, జోగిన్ పల్లి అజిత్ రావు, దూలం సంపత్ గౌడ్ తదితరులు ఉన్నారు.

కనగర్తిలో పందుల బెడద

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్



పెద్దపల్లి మండలంలోని కనగర్తి గ్రామంలో పందులు విచ్చలవిడిగా తిరుగుతూ చేతికి వచ్చిన ధాన్యాన్ని నాశనం చేస్తున్నాయని అవేధన వ్యక్త చేస్తున్నారు. అరుగాలం పండించిన పంటనుపందుల స్వైరవిహారంతో నష్టపోతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పందుల బెడద నుంచి పంటను కాపాడాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

కాంగ్రెస్‌పై బురద చల్లడం సరైంది కాదు

పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ



నవతెలంగాణ-ముత్తారం : కాంగ్రెస్ పార్టీపై బురద చల్లడం సరైంది కాదని ఆ పార్టీ ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు. మంగళవారం ముత్తారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులు, అడవి శ్రీరాంపూర్ మాజీ సర్పంచ్ బర్ల రాధా చంద్రమౌళి కారు ధ్వంసం చేశారని కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేయడం నిరాధారమైన ఆరోపణనని, అంతే కాకుండా సోషల్ మీడియాలో గుండాలని ప్రచారం చేయడం సరైంది కాదని అన్నారు. కారు ధ్వంసానికి వాళ్ల కుటుంబ కలహాలే కారణమని అన్నారు. కారు ధ్వంసం చేసిన నిందితులు ఎవరైనా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరుతున్నామని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మైనార్టీ మండల అధ్యక్షుడు వాజిద్ పాషా, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ కోల విజయ్, వీరగోని అంజి, లక్కం ప్రభాకర్ తదితరులున్నారు.

ముత్తారంలో కాంగ్రెస్ నాయకుల ప్రచారం



నవతెలంగాణ-ముత్తారం: ముత్తారం మండలం కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను వివరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తుందని తెలిపారు. మంథని కాంగ్రెస్ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ తూటి రజిత రఫీ, మాజీ జడ్పీటీసీ జగన్మోహన్ రావు, మాజీ సర్పంచ్‌లు రాపల్లి రామన్న,తదితరులున్నారు.

విద్యార్థులు సేవకులుగా మారాలి

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జాతీయ సేవాపథం ఆధ్వర్యంలో వాలంటీర్లు, అధ్యాపకులు మంగళవారం పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ఆవరణలో గోడలకు ప్రమాదంగా మారిన కొమ్మలను తొలగించారు. గడ్డి పొదలు, పిచ్చి మొక్కలు, చెత్త చెదారం తొలగించారు. ఈ సందర్భంగా జాతీయ సేవాపథకం ప్రోగ్రామ్ అధికారి వాసరవేణి పర్శరాములు మాట్లాడుతూ విద్యార్థులు ఈ సమాజానికి సేవకులుగా మారాలన్నారు. పాఠ్యాంశాలతోపాటు సహపాఠ్యాంశాలు విద్యార్థులను సర్వతోముఖాభివృద్ధి చేస్తామన్నారు. జాతీయ సేవాపథకం ద్వారా విద్యార్థులకు సేవాభావంతోపాటు శ్రమ విలువ తెలుస్తుందని, ఉత్తమ పౌరులుగా ఎదుగతారనీ, కళాశాలలో జాతీయ సేవాపథకం ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహించామనీ ఇంకా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అద్యాపకులు మాదాసు చంద్రమౌళి, బుట్ట కవిత, నీరటి విష్ణు ప్రసాద్, కొడిముంజ సాగర్, ఆర్ గీత, చిలుక ప్రవళిక, అగోలం గౌతమి, బోధనేతర సిబ్బంది విమల్ కుమార్, కె.దేవేందర్, ఎండీ తాజొద్దిన్, లక్ష్మి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అరుణ్, రాకేష్, సంజయ్, దేవరాజు, మనోహర్‌లు పాల్గొన్నారు.

హోం ఓటింగ్ ప్రారంభం

నవతెలంగాణ - చందుర్తి



మండలంలోని పలు గ్రామాల్లో హోం ఓటింగ్ మంగళవారం ప్రారంభమైనది. ఎలక్షన్ అధికారులు ముందుగా మల్యాలలో ప్రారంభించారు. ఎస్సీ కాలనీలో ఓ వృద్ధురాలి ఇంటికి వెళ్లి అధికారులు ఓటును వేయించారు. మొదటి రోజున సనుగుల మాల్యాలలో వికలాంగులు, దివ్యాంగులు కలసి 36ఓట్లు పోలైనట్లుగా ఎలక్షన్ అధికారి తెలిపారు.

సమస్యాత్మక పోలింగ్ బూతులపై నిఘా

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



నవతెలంగాణ - చందుర్తి

సమస్యాత్మక పోలింగ్ బూతులపై ఎప్పటికప్పుడు నిగపెట్టాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ అన్నారు. మంగళవారం నర్సింగాపూర్, తిమ్మాపూర్ ఆశి రెడ్డిపల్లి, జోగాపూర్ గ్రామాల్లో ఎలక్షన్ బూతులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సద్వినియోగం చేసుకునేందుకు పోలీసులు బందోబస్తు ఉంటుందన్నారు. ఆయన వెంట డీఎస్పీ నాగేంద్రచారి, సీఐ కిరణ్‌కుమార్, ఎస్సై అశోక్ ఉన్నారు.

'అధిక మొత్తంలో మద్యం విక్రయించొద్దు'

నవతెలంగాణ - హుజురాబాద్



ఈ నెల 30న ఎన్నికల నేపథ్యంలో మద్యం దుకాణాల వారు ఎన్నికల ని య ౦ వ గా ల న ౦ అతిక్రమించి ఒక వ్యక్తికి అధిక మొత్తంలో మద్యం విక్రయించొద్దని హుజురాబాద్ ఎక్సైజ్ సీఐ దుర్గాభవాని అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని పలు దుకాణాలను ఆమె తనిఖీ చేసి స్టాక్ రికార్డులను పరిశీలించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వాహనాల తనిఖీ

హుజురాబాద్ పట్టణ శివారులోని పరకాల క్రాస్ రోడ్ వద్ద ఎక్సైజ్ పోలీసుల ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు. జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఎ.భాస్కర్‌రెడ్డి, సీఐ దుర్గభవాని సిబ్బంది పాల్గొన్నారు.

బ్యాలెట్ యూనిట్ ర్యాండమైజేషన్ పూర్తి

నవతెలంగాణ - సిరిసిల్ల

సిరిసిల్ల, వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఎన్నికల నిర్వహణకు జిల్లాకు అదనంగా కేటాయించిన 384లు, బ్యాలెన్స్ బ్యాలెట్ యూనిట్‌లు 384మొత్తం 768బ్యాలెట్ యూనిట్‌లకు ర్యాండమైజేషన్ మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జరిగింది. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధ్వర్యంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సమక్షంలో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసి సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గంకు 359బ్యాలెట్ యూనిట్‌లను, వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గంకు 325 బ్యాలెట్ యూనిట్‌లను కేటాయించారు.

బ్యాలెట్ యూనిట్ ర్యాండమైజేషన్ పూర్తి

నవతెలంగాణ - సిరిసిల్ల

సిరిసిల్ల, వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఎన్నికల నిర్వహణకు జిల్లాకు అదనంగా కేటాయించిన 384లు, బ్యాలెన్స్ బ్యాలెట్ యూనిట్‌లు 384మొత్తం 768బ్యాలెట్ యూనిట్‌లకు ర్యాండమైజేషన్ మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జరిగింది. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధ్వర్యంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సమక్షంలో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసి సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గంకు 359బ్యాలెట్ యూనిట్‌లను, వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గంకు 325 బ్యాలెట్ యూనిట్‌లను కేటాయించారు.

కుంగ్‌ఫు పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్

సిరిసిల్ల పట్టణం వెంకంపేటలోని ఓ ఫంక్షన్ హాల్‌లో కుంగ్ ఫు మాస్టర్ వడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్పార్క్ కుంగ్ ఫు బెల్ట్ టెస్ట్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి విద్యార్థులు భారీగా తరలివచ్చి పోటీల్లో పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఎల్లో, ఆరెంజ్, గ్రీన్, బ్లూ, పర్పుల్ బ్రౌన్ బెల్ట్‌లను సాధించగా, వారికి సర్టిఫికెట్ మెమెంటోలను అతిథులు అందజేశారు. కార్యక్రమంలో సిరిసిల్ల టౌన్ ఎస్ఐ మల్లేశం, ట్రాఫిక్ ఎస్ఐ రాజు, మానసిక వైద్యులు పుణ్ణంచందర్, కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డు నారాయణ, సామాజిక కార్యకర్త అలువాల ఈశ్వర్, ఇంగ్లీష్ యూనియోన్ కరస్పాండెంట్ రాజు, పీఈటీ బాలాజీ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడి చేరిక



బీఆర్ఎస్ పార్టీలో చేరిన బీజేపీ నాయకులు

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు గుండాడి వెంకట్‌రెడ్డితో పాటు జిల్లా నాయకుడు దూస శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకుడు మానుక నాగరాజుయాదవ్‌లు మంగళవారం భారతీయ రాష్ట్ర సమితి సిరిసిల్ల నియోజకవర్గ అభ్యర్థి కేటీఆర్ సమక్షంలో ముస్తాబాద్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీలో భారీగా నాయకులు, కార్యకర్తలు చేరుతుండడంతో బీజేపీ నాయకులు అయోమయానికి గురవుతున్నారు. లగిశెట్టి శ్రీనివాస్ కూడా బీజేపీ టిక్కెట్ ఇవ్వకపోడంతోపాటు పార్టీలో సభలు, సమావేశాలు జరుగుతున్న సీనియర్ నాయకులకు సమాచారం ఇవ్వడం లేదని గుండాడి వెంకట్‌రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. బీజేపీ అభ్యర్థి రాణి రుద్రమదేవి మండలానికి వచ్చే సమాచారం కూడా ఇవ్వడం లేదని పార్టీని అభివృద్ధి చేయడానికి సీనియర్లమంతా కృషి చేస్తే ఇప్పుడు సీనియర్లకు విలువలు ఇవ్వడం లేదని అందుకోసమే పార్టీని వదిలిపెట్టడం జరుగుతుందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు, ఎల్లారెడ్డిపేట మండల రెడ్డి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు గుండాడి వెంకట్‌రెడ్డి తెలిపారు.

అభివృద్ధి చేసిన ఈశ్వర్‌ను గెలిపించండి

నవతెలంగాణ-పెగడపల్లి

ధర్మపురి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన కొప్పుల ఈశ్వర్‌ను ఆశీర్వదించాలని ఆయన కుమార్తె నందిని కోరారు. పెగడపల్లి మండల పరిధిలోని నంచర్ల గ్రామంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గడపగడపకు ప్రచారం చేసిన అనంతరం మహిళలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు అందిస్తున్నా


మాట్లాడుతున్న కొప్పుల ఈశ్వర్ కుమార్తె నందిని

యని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోలి శోభ గోలి సురేందర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మంత్రి వేణు, అడ్వైజర్ కమిటీ అధికార ప్రతినిధి ఇరుగురాల ఆనందం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజు అంజనేయులు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న, ఉప సర్పంచ్ తిరుపతి,గ్రామ శాఖ అధ్యక్షుడు కుంటాల శ్రీనివాస్, మంత్రి హరిగోపాల్, లోకేష్ నాయకులు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశాం

బీఆర్ఎస్ కోరుట్ల ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్

నవతెలంగాణ-మెట్‌పల్లి

కోరుట్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని బీఆర్ఎస్ కోరుట్ల ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్ అన్నారు. మంగళవారం మెట్‌పల్లి పట్టణంలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యం అవుతుందన్నారు. తెలంగాణ



ప్రజలకు ఏం కావాలో కేసీఆర్‌కి తెలిసినంత మరో నాయకుడికి తెలియదని చెప్పారు. మరోసారి బీఆర్ఎస్‌కు అవకాశం కల్పిస్తే ఎంతో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఓజ్జెల శ్రీనివాస్, మార్గం గంగాధర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నాన్న చేసిన అభివృద్ధిని చూసి తమ్ముడికి ఓటేయండి

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

నాన్న చేసిన అభివృద్ధిని చూసి తమ్ముడికి ఓటేయాలని ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు కుమార్తె డాక్టర్ సమతారావు ప్రజలను అభ్యర్థించారు. ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో బీఆర్ఎస్ కోరుట్ల ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్ కుమార్‌కు మద్దతుగా ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఆమె వెంట ఎంపీపీ జాజాల భీమేశ్వరి, సర్పంచ్ సున్నం నవ్యశ్రీ, ఎంపీటీసీ దేశెట్టి మమత, సింగిల్ విండో చైర్మన్ అంకతి రాజన్న, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు దశరథ్‌రెడ్డి, ఉప సర్పంచ్ ఆసతిరాజం, నాయకులు జాజాల జగన్ రావు, సున్నం సత్యం , దేశెట్టి రాజిరెడ్డి, పెంట లింబాద్రి, తదితరులు పాల్గొన్నారు.


ఓట్లు అభ్యర్థిస్తున్న విద్యాసాగర్‌రావు కుమార్తె

కరాటే పోటీల్లో ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-జగిత్యాల

కరీంనగర్‌లోని అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 17,18,19 తేదీలలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీలలో 15 రాష్ట్రాలకు చెందిన 1500 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలలో జగిత్యాల ఒకినావా మార్షల్ ఆర్ట్ అకాడమీకి చెందిన 54 మంది క్రీడాకారులు ప్రతిభ కనబర్చి 48 పతకాలు సాధించారని జగిత్యాల జిల్లా స్పోర్ట్స్ కరాటే- డో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మర్రిపెల్లి శ్రీనివాస్ తెలిపారు. కటా, కుమితే (ఫైట్) సబ్ - జూనియర్, జూనియర్, క్యాడెట్, సీనియర్ బాలుర, బాలికల కటా, కుమితే (ఫైట్) విభాగాల్లో విశేష ప్రతిభ కనబర్చి పథకాలు సాధించిన విద్యార్థులను సినీహీరో సుమన్, కరాటే అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఈ శ్రీనివాస్, చైర్మన్ వసంత్ కుమార్,సీనియర్ మాస్టర్ ఎం. లింగయ్య, జిల్లా అధ్యక్షుడు మర్రిపెల్లి శ్రీనివాస్, అనంతుల కాంతారావు, అభినందించారు.

అమ్మ నా కొడుకును ఆదరించండి..

నవతెలంగాణ -మెట్‌పల్లి

మెట్‌పల్లి పట్టణంలోని ప్రధాన కూరగాయల మార్కెట్‌లో కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు తన కుమారుడు బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్‌కుమార్ కోసం ఓట్లు అభ్యర్థించారు. నాలుగు పర్యాయాలు ప్రజలకు సేవచేసే అవకాశం కల్పించారని, తన శక్తికి మించి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని పేర్కొన్నారు. తన కుమారుడికి అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు.



బీఆర్ఎస్‌కు ఓటేయండి

బీఆర్ఎస్ జగిత్యాల అభ్యర్థి సంజయ్‌కుమార్

నవతెలంగాణ-సారంగాపూర్

నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని బీఆర్ఎస్ జగిత్యాల అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం బీర్పూర్ మండలంలోని తుంగూర్, కొల్వాయి, రేకులపల్లి, తాళ్ల ధర్మారం, కోమన్‌పెల్లి, చిన్న కొల్వాయి, గ్రామాల్లో సంజయ్‌కుమార్ ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. 70 ఏండ్ల చరిత్రలో నియోజకవర్గాన్ని ఎవరూ పట్టించుకోలేదని, వేల కోట్లు తీసుకొచ్చి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త యువ నాయకుడు ఓగుల



విజయ్‌తో పాటు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన సుమారు 50 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీర్పూర్ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నరపాక రమేష్, నాయకులు ముప్పల రామచంద్రరావు, కొలుముల రమణ, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

అడిగినవన్నీ చేశాను.. మరోసారి గెలిపించండి

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకే రవిశంకర్

నవతెలంగాణ-కొడిమ్యాల

ప్రతి గ్రామంలో అడిగినవన్నీ పనులు చేశానని మరోసారి భారీ మెజారిటీతో గెలిపించాలని చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి సుంకే రవిశంకర్ కోరారు. మంగళవారం మండలంలోని అప్పారావు పేట, దమ్మయపేట ,కోనాపూర్, సూరంపేట ,కొడిమ్యాల, పూడూరు గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. స్థానిక బిడ్డను లోకల్‌లో ఉంటూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ అభివృద్ధి చేస్తున్నానని తెలిపారు. నాన్ లోకల్ అభ్యర్థులకు అడ్రస్ లేదని వారు చెప్పే మాయ మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. కొన్ని మిగిలిపోయిన


మాట్లాడుతున్న సుంకెరవిశంకర్

పనులు ఉన్నవి వాస్తవమేనని వాటిని అతి త్వరలోనే పూర్తి చేస్తానని నాకు మరోసారి అవకాశం ఇచ్చి గెలిపించాలన్నారు. మేనేని స్వర్ణలత పునుగోటి ప్రశాంతి, పొనుగోటి కృష్ణారావు, మేనేని రాజనర్సింగ రావు, కొత్త జయపాల్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, పులి వెంకటేష్‌గౌడ్ ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

కల్వర్ట్ నిర్మాణమెప్పుడో..?

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాల పట్టణంలోని లింగంపేట నుంచి అంతర్గాం, హస్నాబాద్ గ్రామాలకు వెళ్లే రహదారిపై ఉన్న కల్వర్ట్ భారీ వర్షాలకు కొట్టు కుపోయింది. కానీ అధికారులు ఇప్పటి వరకూ కల్వర్ట్ మరమ్మతులు చేపట్టలేదు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.


ధ్వంసమైన రోడ్డు

కొనుగోలు కేంద్రం సందర్శన

నవతెలంగాణ-జగిత్యాల

జగిత్యాల రూరల్ మండలంలోని కల్లెడ, తక్కళ్లపల్లి, అనంతారం, లక్ష్మీపూర్, తిమ్మాపూర్, పోరండ్ల గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఏపీఎం గంగాధర్ మంగళ వారం సందర్శించారు. కొనుగోళ్ల నమోదు, పుస్తకాల నిర్వహణను పరిశీలించారు. రూరల్ మండలంలో 15 కేంద్రాల నుంచి 26460 క్వింటాళ్లు, అర్బన్ మండలంలో 4 కేంద్రాల నుంచి 4840 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశామని చెప్పారు. సీసీలు, గంగారం, రవిందర్ పాల్గొన్నారు.


ధాన్యం పరిశీలిస్తున్న ఏపీఎం గంగాధర్

ఘనంగా మత్స్యకారుల దినోత్సవం


పాల్గొన్న మత్స్యకారులు

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో మత్స్యకారుల దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గంగపుత్రులు, మత్స్య కారుల అధ్వర్యంలో జెండా అవిష్కరణ చేసి గేయం ఆలపించారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు బక్కి నారాయణ, ఉపాధ్యక్షుడు పందిరి పోశయ్య కార్యదర్శి మగ్గిడి రవిందర్, గంగపుత్ర సంఘం అధ్యక్షుడు గుడ్ల యాకోబ్, బక్కి శ్రీనివాస్, బక్కి పోశయ్య, ఎల్లా స్వామి దాస్,కుమ్మరిపెల్లి నరేష్, న్యావనంది సురేందర్, కుమ్మరిపెల్లి మల్లేష్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లకు మరమ్మతులు

- తహసీల్దార్ కార్యాలయం ఎదుట బోర్డు ఏర్పాటు
- నవతెలంగాణ కథనాలకు స్పందించిన అధికారులు

నవతెలంగాణ-రాయికల్

పట్టణంలోని మార్కెట్ రోడ్డులో గల మరుగు దొడ్లకు డోర్‌తో పాటు, చెత్తాచెదారం తొలగించారు. ఈనెల 21న నిరుపయోగంగా మరుగు దొడ్లు అనే కథనానికి అధికారులు స్పందించి చెత్తాచెదారం తొలగిం చారు. అలాగే ఈ నెల 17న సార్ జర ఈ బోర్డు సరిచేయరు శీర్షికన నవ తెలంగాణ దిన పత్రికలో ప్రచురితమైన కథనానికి తహసీల్దార్ అబ్దుల్ ఖయ్యాం స్పందించి విరిగి పోయిన బోర్డును సరిచేపించారు.




సరిచేసిన కార్యాలయం బోర్డు

నవతెలంగాణ

5

పెద్దపల్లి

బుధవారం | నవంబర్ 22, 2023 | www.navatelangana.com

తెలంగాణలో చిచ్చుపెట్టేలా ఆంధ్ర పార్టీల కుట్రలు

▸ బంగారు తెలంగాణ నిర్మాణానికి కృషి చేస్తున్న కేసీఆర్ ▸ రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

నవతెలంగాణ-గోదావరిఖని:
పచ్చగున్న తెలంగాణలో చిచ్చుపెట్టేలా ఆంధ్రపార్టీల కుట్రలు చేస్తున్నారని రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. సింగరేణి కార్మికులను నడిరోడ్డు మీద పడేసింది కాంగ్రెస్ పార్టీ అని... కాంగ్రెస్ హయాంలో బొగ్గు కుంభకోణాలు జరిగాయని, గని కార్మికులను కంటికి రెప్పలాగా కాపాడుకుంది సీఎం కేసీఆరేనని అన్నారు. తెలంగాణ రాకముందు మన బతుకులు ఉండేవో ఒకసారి ఆలోచించాలని అన్నారు. మంగళవారం సింగరేణి ఆర్జీ-1 ఏరియా వర్క్ షాపు సమీపంలో ఎమ్మెల్యే చందర్ ప్రజాఆశీర్వాద యాత్ర సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడంతో ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో ప్రతి కార్మిక కుటుంబంలో సంతోషం వెలుగులు నిండాయని, కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం పరితపించే సీఎం కేసీఆర్‌కి మద్దతుగా నిలవాలని కోరారు. 14 ఏళ్ల వీరోచిత పోరాటంతో తెలంగాణను సాధించిన సీఎం కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రం అన్ని రంగాల అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. రాష్ట్ర అభివృద్ధిని, సంక్షేమాన్ని ఓర్వలేని తెలంగాణ ద్రోహి అయిన టీడీపీ కాంగ్రెస్‌కు మద్దతుగా నిలవడం ప్రజలు గమనించాలన్నారు. 55 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో చీకటి అనుమకుందని.. కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్ల కాలంలో వెలుగులు నిండుతున్నాయని అన్నారు. సమగ్ర అభివృద్ధిని సాధిస్తున్న తెలంగాణను దెబ్బతీయాలని కుట్రతో కాంగ్రెస్, బీజేపీలు మోసపూరిత విధానాలను అవలంబిస్తున్నాయని అన్నారు. కేసీఆర్ సహకారంతో రామగుండం నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు ఎమ్మెల్యే చందర్ తెలిపారు. నవంబర్ 30వ తేదీన జరిగే ఎన్నికల్లో సంక్షేమ ప్రభుత్వానికి అండగా నిలవాలని, కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈనెల 24వ తేదీన ముఖ్యమంత్రి కేసీఆర్ భారీ బహిరంగ సభకు వస్తున్న నేపథ్యంలో నియోజకవర్గ ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ బంగి అనిల్ కుమార్, టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, కార్పొరేటర్లు ఇంజపురి పులేందర్, బాలరాజ్ కుమార్, టీబీజీకేఎస్, బీఆర్ఎస్ నాయకులు పిటి స్వామి, నూనె కొమురయ్య, గంధ్ర దామోదర్, నేరెల్లి సదయ్య, దేవ వెంకటేశం, అడప శ్రీనివాస్, జిమ్మీ బాబు, బండరాజు, దేవి లక్ష్మీనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు



పార్టీలోకి ఆహ్వానిస్తున్న జడ్పీ చైర్మన్

నవతెలంగాణ-ముత్తారం:
ముత్తారం ఎంపీపీ జక్కుల ముత్తయ్య పటేల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని సీతంపేట గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన 10 మంది యూత్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి బీఆర్ఎస్ అభ్యర్థి, జడ్పీచైర్మన్ పుట్ట మధూకర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

కాంగ్రెస్‌లోకి చేరికలు



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-ముత్తారం:
ముత్తారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి సంబంధి ంచిన 15 మంది బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం వారికి మంథని కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుపార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఇనుముల కొమురయ్య, రాములు, ఉప్పలయ్య, లక్ష్మయ్య, సదానందం, సది, రాజేశం, ఓదెలు ఉన్నారు. కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చందర్‌ను గెలిపించాలని ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న కోరుకంటి ఉజ్వల

నవతెలంగాణ-గోదావరిఖని:
రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్‌ను గెలిపించాలని మంగళవారం రామ గుండం కార్పొరేషన్ 48వ డివిజన్ లో ఎమ్మెల్యే కుమార్తె కోరుకంటి ఉజ్వల ఎన్నికలు ప్రచారం చేపటారు. కారు గుర్తుకు ఓటు వేసి కోరుకంటి చందర్‌ను ఎమ్మెల్యే గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పొన్నం విద్య లక్ష్మణ్ గౌడ్, కో ఆప్షన్ సభ్యురాలు తానిపర్తి విజయలక్ష్మి, నాయకులు బెందే నాగభూషణం, నూనె బోధలు, నాని, ఓదెలు, ప్రతాప్, సతీష్, లక్ష్మణరావు, చిదురాల అశోక్, లక్ష్మీనారాయణ రెడ్డి, భాస్కర్, ఓదన్న, లింగయ్య తదితరులున్నారు. అదేవిధంగా బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి మూల విజయా రెడ్డి ఆధ్వర్యంలో కార్పొరేషన్ పరిధిలోని 7,40,49వ డివిజన్‌లోఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఈవీఎం మిషన్‌ల రెండో ర్యాండమైజేషన్ నిర్వహణ



నవతెలంగాణ-గోదావరిఖని:
రామగుండం నియోజవర్గ పరిధిలోని రిటర్నింగ్ కార్యాలయంలో మంగళవారం ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రాణా, రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ ఆధ్వర్యంలో నామినేషన్ అభ్యర్థుల వారి పోలింగ్ ఏజెంట్‌ల సమక్షంలో ఈవీఎం మిషన్‌ల రెండో ర్యాండమైజేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రాణా మాట్లాడుతూ నామినేషన్ అభ్యర్థులు వారి ఏజెంట్‌లకు ఎలాంటి సందేహాలు, వివరాలు, కంప్లైంట్స్ ఉన్నా తనకు తెలియజేయలని, సువిధ పోర్టల్,ఇతర అంశాలపై సందేహాలను సూచనలను అడిగి తెలుసుకున్నారు. హోం ఓటింగ్ ప్రక్రియకు సంబంధించి 12డి దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను నామినేషన్ అభ్యర్థులకు తెలియజేశారు. 22, 23 నవంబర్ రోజులలో ఇంటి వద్ద నుంచి ఓటు పోలింగ్ నిర్వహించబడుతుందని, ఈ పోలింగ్ నాడు నామినేషన్ అభ్యర్థుల పోలింగ్ ఏజెంట్లు కూడా పాల్గొనవచ్చని తెలియజేశారు.

ప్రజలందరూ గులాబీ పార్టీ వైపే

▸ పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి



ఓట్లను అభ్యర్థిస్తున్న దాసరి

నవతెలంగాణ-జూలపల్లి
ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నారని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్షాలకు మూడోసారి భంగపాటేనని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి స్పష్టం చేశారు. జూలపల్లి మండలం కాచాపూర్, కీచులాటపల్లి గ్రామాలలో గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులను వివరించారు. అనంతరం మాట్లాడుతూ అధికా రంలో ఉన్నప్పుడు ఏం చేశారని ప్రజలు మరోసారి నమ్మి ఓట్లు వేస్తారన్నారు. మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రమాణ స్వీకా రం చేయడం ఖాయమని, పెద్దపల్లిలో సైతం గులాబీ జెండా ఎగురుతుందన్నారు. వారంటీ లేని పార్టీ ఆరు గ్యారంటీలు ఇచ్చినా, 60 గ్యారంటీలు ఇచ్చినా ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితి లేదన్నా రు. సంక్షేమ పథకాల అమలులో దేశంలోని తెలంగాణ నంబర్ వన్ స్థానంలో ఉందని, ప్రపంచంలో ఎక్కడా కూడా కేసీఆర్ అందిస్తున్న పథకాలు లేవన్నారు. ఇంటింటా ప్రచారంలో ఎమ్మెల్యే వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్,ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి-రాంగోపాల్ రెడ్డి, జడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్, మండల పార్టీ గౌరవాధ్యక్షుడు కంది చొక్కారెడ్డి, వైస్ ఎంపీపీ మొగురం రమేష్, వైస్ ఛైర్మెన్ కంది మల్లారెడ్డి,కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే కటిక చీకట్లే

▸ అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి కారు గుర్తుకు ఓటేయండి ▸ మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్



మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్

నవతెలంగాణ-ముత్తారం:
కాంగ్రెస్‌కు ఓటేస్తే రాష్ట్రంలో మళ్లీ కటిక చీకట్లు అలుముకుంటాయని మంథని బీఆర్ఎస్ అభ్యర్థి, జడ్పీచైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. మంగళవారం ముత్తారం మండలంలోని మైదంబండ, సర్వారం, ఖాజీపల్లి, శుక్రవారంపేట గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన ఈ 10 సంవత్సరాలలో ప్రజలు, రైతాంగం ఏనాడు కూడా కరెంటు కష్టాలు పడలేదని, రోజుకు మూడు గంటల కరెంటు ఇస్తానన్న కాంగ్రెస్ కావాలా... 24 గంటల కరెంటు ఇస్తున్న కేసీఆర్ కావాలా ప్రజలు ఆలోచించాలన్నారు. తాగు, సాగు రంగాల్లో 2014 ముందు నియోజకవర్గ ఏ విధంగా ఉందో ఇప్పుడు ఏ విధంగా ఉందో ప్రజలు ఆలోచించాలని కోరారు. కాళేశ్వరం జలాలతో ఎస్సారెస్పీ కాలువ ల్లోకి గోదావరి జలాలను ఈ ప్రాంత రైతాంగానికి అందించి బీడు భూములను సైతం సస్యశ్యా మలంగా మార్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే అన్నారు. సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు కొనసాగాలంటే కారు గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు అమలు సాధ్యం కానీ ఆరు గ్యారం టీలతో ముందుకు వస్తున్నారని వారిని నమ్మి మోసపోవద్దని అన్నారు. తాను గతంలో ఎమ్మెల్యే గా, ప్రస్తుతం జడ్పీ చైర్మన్‌గా చేసిన అభివృద్ధిని చూసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ముత్త య్య, చెల్కల స్వర్ణలత అశోక్, సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్ రావు, మాజీ ఎంపీపీ రైతుబంధు మండల అధ్యక్షుడు అత్తే చంద్ర మౌళి, మండల మహిళా అధ్యక్షు రాలు పప్పు స్వరూప, సర్పంచులు ఎర్రం శారద సదా నందం, అత్తే లలిత, ఎంపీటీసీలు ఒద్ది తిరుమల తిరుపతి, శ్యామల సదానందం,సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు నూనెకుమార్, సర్పంచ్‌లు వేల్పూరి సంపత్‌రావు, మహేందర్, స్రవంతి శ్రీనివాస్ తదితరులున్నారు.

బీఎస్సీ అగ్రికల్చర్
విద్యార్థుల క్షేత్ర పర్యటన



అగ్రికల్చర్ క్షేత్రస్థాయి పర్యటనలో విద్యార్థులు

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్
కొండాలక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం, రామగిరి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మల్లారెడ్డి యూనివర్సిటీ అగ్రికల్చర్ బీఎస్సీ విద్యార్థులు మంగళవారం గ్రామీణ వ్యవసాయ పని అనుభవ కార్యక్రమం నిర్వహించారు. పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి రైతు వేదిక వద్ద పీఆర్ఏ కార్యక్రమం నిర్వహించి అధ్యయనం చేశారు. కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ. శ్రీనివాస్ ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహణ కల్పించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అలివేణి, సర్పంచ్ గాండ్ల మల్లేషం, రైతులు పాల్గొన్నారు.

ప్రతి వాహనాన్ని
క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

సీఐ కర్ర జగదీష్



తనిఖీ చేస్తున్న సీఐ జగదీష్

నవ తెలంగాణ-సుల్తానాబాద్ రూరల్
చెక్ పోస్ట్‌ల వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి పరిశీలించాలని సీఐ కర్ర జగదీష్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని దుబ్బపల్లి చెక్‌పోస్ట్ వద్ద వాహనాల తనిఖీని ఎస్సై విజేందర్‌తో కలిసి నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వాహనాల తనిఖీ ముమ్మరంగా నిర్వహిస్తున్నామని ఎలాంటి అనుమానం వచ్చిన ఉపేక్షించేది లేదని వాహనదారులు విధిగా తనిఖీఅధికారులకు సహకరించాలని అన్నారు.

పీవో, ఏపీవోలకు పోలింగ్‌పై శిక్షణ



మాట్లాడుతున్న ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రాణా

నవతెలంగాణ-గోదావరిఖని:
రామగుండం నియోజకవర్గం పరిధిలో ఎన్టీపీసీ ఆడిటోరియం హాల్ నందు మంగళవారం, బుధవారం రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ ఆదేశాల మేంకు పీవో, ఏపీవోలకు పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు, పోలింగ్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించబడిందని ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి సంపత్ రావు తెలిపారు. పీవో, ఏపీవోలకు ఈసీఐచే జారీచేయబడ్డ పోలింగ్ విధుల హ్యాండ్ బుక్ అందజేయడం జరిగిందని, ప్రతి పోలింగ్ అధికారి హ్యాండ్ బుక్‌లను రెండు, మూడు సార్లు చదవాలని, వాటిని అనుసరించి పీవో, ఏపీవోలు విధులు, పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు విధులు సమయం తేదీలు వివరాలను వివరించడం జరిగిందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రాణా, రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ పాల్గొని ఉద్దేశించి పలు సూచనలు చేశారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రాణా మాట్లాడుతూ ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం పోలింగ్ నిర్వహించడంలో పీవోల బాధ్యత మూల స్తంభం లాంటిదని పేర్కొన్నారు. మాక్ పోలింగ్ ప్రక్రియపై, పోలింగ్ ఏజెంట్‌తో సమన్వయంగా వ్యవహరించి,వివరిస్తూ పూర్తిపారదర్శకంగా ఎన్నికల పోలింగ్ సజావుగా జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రాణా, రిటర్నింగ్ అధికారి అరుణ శ్రీ, ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి సంపత్ రావులు పాల్గొన్నారు.

ఓటు గోప్యత పాటించేలా పటిష్ట చర్యలు

ఇంటి నుంచి ఓటు వేసే ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్

నవ తెలంగాణ- పెద్దపల్లి
పెద్దపల్లిలోని అమర్‌నగర్‌లో జరుగుతున్న ఇంటి నుంచి ఓటు సేకరించే ప్రక్రియను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ మంగళవారం పరిశీలించారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, దివ్యాంగులకు, 80 ఏళ్ళు పైబడిన వృద్దులకు భారత ఎన్నికల కమిషన్ ఇంటి వద్ద నుంచి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించిందని, పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించు కునేందుకు 622 మంది దరఖాస్తు చేసుకున్నారని, వారి కోసం ప్రత్యేక ఎన్నికల బృందాలు ఏర్పాటు చేసి ఓటర్ల ఇంటి నుంచి ఓటు హక్కు సేకరిస్తున్నా మని అన్నారు. ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునే సమ యంలో ఓటరు గోప్యత పాటించే విధంగా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఓటు స్వీకరించే ప్రక్రియను పూర్తి స్థాయిలో వీడియో రికార్డింగ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి సి.హెచ్. మధుమోహన్, తహసీల్దార్ రాజ్ కుమార్,పాల్గొన్నారు.

సమస్యలపై నాయకులను నిలదీయాలి

పౌరహక్కుల సంఘం నేతలు



మాట్లాడుతున్న కుమారస్వామి

నవతెలంగాణ, కోల్‌సిటీ:
ఓట్ల కోసం వచ్చే రాజకీయ నాయకులను ప్రజాసమస్యలపై నిలదీయాలని పౌర హక్కుల సంఘం నేతలు అన్నారు. సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాన్ని మంగళవారం గోదావరిఖని అంబేద్కర్ విగ్రహం ఎదుట విడుదల చేశారు. కార్యక్రమంలో భాగంగా ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమార స్వామి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్రకటిత ఎమెర్జెన్సీని అమలు చేస్తూ ప్రజాస్వామిక విలువలను విధ్వంసం చేస్తున్నా యని ఆరోపించారు. బొగ్గు గనులను ప్రైవేటు పరం చేసేలా కేంద్రం తెచ్చిన బిల్లులన్నింటికీ సీఎం కేసీఆర్ మద్దతు తెలిపారని విమర్శించారు.

ఉద్యోగాల పేరుతో ఆర్ఎఫ్‌సీఎల్ కుంభకోణం ..
రామగుండం ఎరువుల ఫ్యాక్టరీలో ఉద్యోగాల పేరుతో స్థానిక ఎమ్మెల్యే కోరుకంటి చందర్ 77కోట్ల అవినీతికి పాల్పడి అమాయకుల ప్రాణాలు బలిగొన్నాడని తీవ్రంగా విమర్శించారు. దాని మీద ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు నిరసన తెలిపినా కనీసం సీఎం కేసీఆర్ పట్టించుకోకుండా చందర్‌ను ప్రోత్సహించి దౌర్జన్యాలను కొనసాగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పౌంహక్కుల సంఘం నాయకులు శ్రీపతి రాజగోపాల్, నీర వినోద్, బాలసాని రాజయ్య, దళిత లిబరేషన్ ఫ్రంట్ నాయకుడు మార్వాజీ సుదర్శన్, తెలంగాణ రైతు సాధన సమితి అధ్యక్షుడు ముడిమడుగుల మల్లన్నలు పాల్గొన్నారు.

FORMAT C-1

(for Candidate to publish in News paper, TV)

Declaration about Criminal Cases:

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP(Civil) 536 of 2011 (Public interest Foundation & Ors Vs Union of India & Anr.)

Name of Address of Candidate	:	KORUKANTI CHANDER PATEL H: No 17-5-225/1, Chandra Shekar Nagar, Godavarikhani, MDL: Ramagundam, Dist: Peddapalli
Name of Political Party	:	BHARAT RASHTRA SAMITHI
Name of the Election	:	General Elections to Telangana Legislative Assembly
Name of Constituency	:	023-RAMAGUNDAM

I, KORUKANTI CHANDER PATEL, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl. No	Name of Court	Case No. and Dated	Status of Case(s)	Sections(s) of Acts concerned and brief description of offence(s)
1.	The Hon'ble Special Sessions Trail for Criminal Cases on Elected MLAs, MPs Nampalli Hyderabad	Cr.No. 130/2021 PS Nagarjuna Sagar 27.03.2021	Pending	U/S 269, 188 of IPC Sec.51(B) Disaster Manage Act without wearing face masks and not maintained social distance and he conducted road show with rally. During TSLA By Elections 2021

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & Date(s) of Order(s)	Description of offence(s) & Punishment imposed.	Maximum Punishment Imposed.
1	-NIL-	-NIL-	-NIL-

* In the case to council to states or election to Legislative council by MLAs, mention the election concerned in place of name of Constituency.

Sd/- KORUKANTI CHANDER PATEL

రాష్ట్రస్థాయి పురస్కారానికి గాయత్రి విద్యార్థుల ఎంపిక


విద్యార్థులను అభినందిస్తున్న డీసీపీ

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్
ఈ నెల 5వ తేది నుండి 10వ తేది వరకు శ్రీ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్,తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో గోదావరిఖని లోని సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో నిర్వహించిన తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంప్‌లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్‌కి చెందిన గైడ్స్8వ తరగతికి చెందిన విద్యార్థులు పాల్గొని అద్భుత ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి గవర్నర్ పురస్కారానికి అర్హత సాధించారు.ఈ సందర్భంగా గవర్నర్ పురస్కారానికి అర్హులైన గైడ్స్‌ని పెద్దపల్లి డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ) చేతన అభినందిస్తూ సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, గైడ్ కెప్టెన్ స్రవంతి పాల్గొన్నారు.

FORMAT C-1

(for Candidate to publish in News paper, TV)

Declaration about Criminal Cases:

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP(Civil) 536 of 2011 (Public interest Foundation & Ors Vs Union of India & Anr.)

Name of Address of Candidate	:	MAKKAN SINGH RAJ THAKUR H.No.3-5-174, Masjid Turning, Ramagundam.
Name of Political Party	:	Indian National Congress
Name of the Election	:	Telangana state Legislative Assembly Election-2023
Name of Constituency	:	023-RAMAGUNDAM

I, MAKKAN SINGH RAJ THAKUR, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl. No	Name of Court	Case No. and Dated	Status of Case(s)	Sections(s) of Acts concerned and brief description of offence(s)
1.	I Addl Judicial Magistrate of 1st Class at Godavarikhani PS I-Town	CR No. 610/18, CC No.160/19	Summons	448, 188, 177 R/W 34 IPC

(B) Details about cases of conviction for criminal offences


Sl. No.	Name of Court & Date(s) of Order(s)	Description of offence(s) & Punishment imposed.	Maximum Punishment Imposed.
1	NIL	NIL	NIL
2	NIL	NIL	NIL
3	NIL	NIL	NIL

* In the case to council to states or election to Legislative council by MLAs, mention the election concerned in place of name of Constituency

యువతి ఆత్మహత్య

నవతెలంగాణ-ధర్మారం
మండలంలోని గోపాలరావు పేట గ్రామానికి చెందిన బద్దం మౌనిక అలియాస్ రోషిని (24)పెళ్లి 4 సంవత్సరాలు గడిచినా పిల్లలు పుట్టడం లేదని, మనోవేదనకు గురై ఈనెల 19న తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగింది. గమనించిన బంధువులు వెంటనే ఆమెను కరీంనగర్ ఆసుపత్రికి తీసుకువెళ్లగా చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం మృతి చెందిందని మృతురాలి తండ్రి దొడ్ల కొమురయ్య పోలీసులకు తెలిపారు.

గడపగడపకు బీఆర్ఎస్ ప్రచారం


ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకురాళ్లు

నవతెలంగాణ-ముత్తారం:
ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో మండలం బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పప్పు సరూప ఆధ్వర్యంలో మంగళవారం గడపగడప ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ గ్రామ మహిళ అధ్యక్షురాలు అక్కపాక పద్మ, మహిళలు పాల్గొని గడపగడపకు బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూ కర్‌కు ఈ సారి అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అల్లం తిరుపతి, బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు వేల్పుల శ్రీశైలం యాదవ్, ప్రశాంత్, నక్క రాజయ్య, తదితరులున్నారు.

7
నవతెలంగాణ
కరీంనగర్ - పెద్దపల్లి
బుధవారం | నవంబర్ 22, 2023 | www.navatelangana.com

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన పోలీసు ఎన్నికల అబ్జర్వర్

నవతెలంగాణ - సైదాపూర్

మండలంలోని పోలింగ్ కేంద్రాలను మంగళవారం పోలీస్ ఎన్నికల అబ్జర్వర్ (ఐజి) సోనంటెన్సింగ్ బూటియా వెన్కేపల్లి, దుద్దెనపల్లి పరిశీలించారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు, పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. ఆయన వెంట హుజురాబాద్ రూరల్ సీఐ సంతోష్ కుమార్, ఎస్సై జన్న ఆరోగ్యం, తదితరులు ఉన్నారు.



వీణవంక పోలీస్ స్టేషన్‌లో సీపీ తనిఖీ



నవతెలంగాణ - కరీంనగర్ క్రైం : వీణవంక పోలీస్ స్టేషన్‌ను పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి మంగళవారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి, ఎన్నికల నేరస్తుల, రౌడీ షీటర్ల వివరాలు తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని అవసరమైన అన్ని ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్, వాహన తనిఖీలు నిర్వహించి ఓటర్లకు భద్రతా భావాన్ని కలిగించాలని సూచించారు. పాత ఎన్నికల నేరస్తులు, రౌడీ షీటర్లు ఎన్నికల కోడ్ ఉల్లంఘించి ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. నిఘా వ్యవస్థను పటిష్ట పరచి అనుమతి లేని సమావేశాలు, విందు కార్యక్రమాలు, అక్రమ పంపిణీలను గుర్తించి బాధ్యులతో పాటు సహకరించిన వారిపై కూడా కేసులు నమోదు చేయాలన్నారు. ఆయనవెంట జమ్మికుంట రూరల్ ఇన్‌స్పెక్టర్ కె.కిషోర్, ఎస్‌హెచ్ఓ, ఎస్ఐ ఎండి.ఆసిఫ్, సిబ్బంది ఉన్నారు.

వివేకానందలో కెరీర్ అవగాహనా సదస్సు



నవతెలంగాణ - కరీంనగర్ : కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో డిగ్రీ విద్యార్థులకు ఒక రోజు అవగాహన సదస్సు నిర్వహించినట్టు ట్రైనింగ్, ప్లేస్మెంట్ ఆఫీసర్ మహమ్మద్ అబ్దుల్ సలీం తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవాలంటే విద్యార్థులు తమ నైపుణ్యాన్ని నవీకరించుకోవాలని తెలిపారు. టాస్క్ శిక్షకుడు బి.బాలు ప్రవరాఖ్య విద్యార్థులకు వివిధ రంగాలలో ఉద్యోగ అవకాశాల పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్.శ్రీనివాస్, ఏసీఓ బి.సంపత్ కుమార్, బి.రామేశ్వరరావు, డాక్టర్ ఆర్.గోపికృష్ణ, డాక్టర్ ఎండీ.అలీఖాన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

తనిఖీలు ముమ్మరం చేయాలి

జిల్లా ఎక్సైజ్ అధికారి పి.శ్రీనివాసరావు



నవతెలంగాణ - చొప్పదండి : ఆర్నకొండ చెక్ పోస్ట్ వద్ద ఎన్నికల నేపథ్యంలో తనిఖీలను ముమ్మరం చేయాలని జిల్లా ఎక్సైజ్ అధికారి పి.శ్రీనివాసరావు సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం ఆయన ఆర్నకొండ చెక్‌పోస్ట్ (ఎస్ఎస్‌టి)ని తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ తాతాజీ, చెక్‌పోస్ట్ పర్యవేక్షకుడు శ్రవణ్ కుమార్, సిబ్బంది ఉన్నారు.

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నిబంధనలను ఉల్లంఘించి మద్యం విచ్చలవిడిగా సరఫరా జరిగినట్లయితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎక్సైజ్ అధికారి పి.శ్రీనివాసరావు మద్యం దుకాణదారులను హెచ్చరించారు. చొప్పదండిలో మంగళవారం మద్యం దుకాణాల్లో తనిఖీ చేశారు.

ఓటమి భయంతోనే కాంగ్రెస్ నాయకులపై ఐటీ దాడులు

ఎన్ఎస్‌యూఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు నాగ మధుయాదవ్

నవతెలంగాణ - హుజురాబాద్



మాట్లాడుతున్న ఎన్ఎస్‌యుఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు నాగ మధుయాదవ్

ఓటమి భయంతోనే కాంగ్రెస్ నాయకులపై ఐటీ దాడులు చేస్తున్నారని ఎన్ఎస్‌యూఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు నాగ మధుయాదవ్ అన్నారు. మంగళవారం ఆయన స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా కాంగ్రెస్ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో పెరిగిన ఆదరణను ఓర్వలేక బీఆర్ఎస్, బీజేపీ నాయకులు కాంగ్రెస్ నాయకులపై ఐటీ దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. ఏడుసార్లు హుజురాబాద్ నియోజకవర్గం నుండి గెలిచిన ఈటల రాజేందర్ చేసింది ఏమీ లేదని అన్నారు. జమ్మికుంట పట్టణంలో నిర్వహించే కాంగ్రెస్ విజయభేరి సభకు ప్రజలు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు తిప్పారపు సంపత్, యేముల పుష్పలత పాల్గొన్నారు.

వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక దష్టిని సారించాలి

కరీంనగర్ డీఈఓ సిహెచ్ వీఎస్‌జనార్ధనరావు



నవతెలంగాణ - చొప్పదండి

వెనుకబడిన విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని కరీంనగర్ జిల్లా విద్యాధికారి సిహెచ్‌విఎస్ జనార్ధనరావు సూచించారు. మండలంలోని రుక్మాపూర్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను మంగళవారం తనిఖీ చేశారు. విద్యార్థులను సమాజానికి ఉపయోగపడే పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. సామర్థ్యాలను పెంపొందించేలా విద్యను బోధించాలన్నారు. పాఠశాల పనితీరుపై సంతృప్తిని వ్యక్తంచేశారు. కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి కర్ర అశోక్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు రఘుకిషోర్, ఉపాధ్యాయులు పి.శ్రీధర్, సురేందర్, సరోజన, శ్రీనివాస్, మల్లికార్జున్, రుష్యేంద్రమని పాల్గొన్నారు.

ముంపు గ్రామాలను పట్టించుకోని ప్రభుత్వం

చొప్పదండి కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యం



ఓటు అభ్యర్థిస్తున్న మేడిపల్లి సత్యం

నవతెలంగాణ - గంగాధర

నారాయణపూర్, గంగాధర ప్రాజెక్టుల ముంపు గ్రామాలను, బాధితులను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని చొప్పదండి కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యం విమర్శించారు. గంగాధర మండలం మంగపేట, ఇస్లాంపూర్, రంగారావుపల్లి, గట్టుభూత్కూర్, హిమ్మత్‌నగర్ గ్రామాల్లో ఆయన మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలువగానే మంగపేట గ్రామాన్ని ముంపు గ్రామంగా ప్రకటించి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద పరిహారం అందిస్తానని భరోస నిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో సాగుతున్న రాక్షస పాలనకు ఈ ఎన్నికల్లో తెరపడనుందని, రైతు సంక్షేమం కాంక్షించే కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుందన్నారు. అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ నిలిచాడని, సుంకెకు చరమగీతం పాడడానికి ప్రజలు సిద్ధం అయ్యా రని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని, ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఇప్పటికే రెండు సార్లు ఓటమి చెందిన ప్రజల మధ్యేనే ఉంటూ సమస్యలపై పోరాటం చేశానని, తనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని ఓటర్లను మేడిపల్లి సత్యం అభ్యర్థించారు. ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, నాయకు లు పుల్కం నర్సయ్య, గడ్డం ఎల్లయ్య, ఒడ్నాల యగ్నేశ్, తోట కరుణా కర్, రోమాల రమేశ్, గంగాధర కనుకయ్య, వేముల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

యూనివర్సిటీ ఆఫ్ విక్టోరియన్ స్టేట్ ఆస్ట్రేలియాకి డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు

నవతెలంగాణ - కరీంనగర్



డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు

ఈ నెల 26 నుంచి డిసెంబర్ 2వ తేదీ వరకు అస్ట్రేలియాలోని విక్టోరియా రాష్ట్ర ప్రభుత్వం వివిధ దేశాల నుంచి విద్యావేత్తలను ఆహ్వానిస్తుంది. ఈ సమావేశాలకు కరీంనగర్‌లోని పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావును ఆహ్వానించినట్లు పాఠశాలల యాజమాన్యం తెలిపింది. విక్టోరియా రాష్ట్ర ప్రభుత్వం ఆస్ట్రేలియా వారు దక్షిణ ఆసియా ఖండం నుంచి 25 మంది ప్రముఖ విద్యావేత్తలను ప్రత్యేకంగా ఆహ్వానించింది. ఈ విద్యావేత్తల బృందంలో పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు ఉంన్నారు. విక్టోరియాలోని యూనివర్సిటీ ఆఫ్ మెల్బోర్న్, ఇంటర్నేషనల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, విక్టోరియా యూనివర్సిటీ, మోనష్ యూనివర్సిటీ, స్వీన్ బర్న్ యూనివర్సిటీ, లట్రోబ్ యూనివర్సిటీ, ఆర్ఎంఐటీ యూనివర్సిటీ, డీకిన్ యూనివర్సిటీ, బ్లాక్ బర్న్ హైస్కూల్ సందర్శించనున్నారు. తదుపరి విక్టోరియన్ ఎడ్యుటెక్ కంపనీస్ ఇంటర్నేషనల్ ఛాంబర్ సమావేశంలో పాల్గొంటారు. పర్యటనలో భాగంగా విక్టోరియన్ గవర్నమెంట్, దక్షిణ ఆసియా విద్యావేత్తలు, ఆస్ట్రేలియా యూనివర్సిటీలు, దక్షిణ ఆసియా విద్యాసంస్థల పార్ట్నర్షిప్ అవకాశాలను అన్వేషిస్తారు. సమావేశంలో పాల్గొంటున్న పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాద రావును పాఠశాలల డైరెక్టర్లు, ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, వీయూఎం ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత ప్రసాద్, శ్రీకర్, రితేష్ మెహత, ప్రోగ్రాం హెడ్ గోపికృష్ణ, సమన్వయ కర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

జమ్మికుంట ఆదిత్య కాటన్ మిల్‌లో ఐటీ దాడులు

నవతెలంగాణ - జమ్మికుంట : జమ్మికుంట పట్టణంలోని ఆదిత్య కాటన్ మిల్‌లో, యజమానులు ముక్క శివన్న, ముక్క నారాయణ ఇండ్లలో మంగళవారం ఐటీ అధికారులు దాడులు నిర్వహించారు. పోలీస్ బందోబస్తు పెట్టి ఏకకాలంలో ఐటీ అధికారులు మూడు బృందాలుగా విడిపోయి ఉదయం ఎనిమిది గంటలకు దాడులు ప్రారంభించారు. ముందు గేటుకు తాళం పెట్టి లోపల సోదాలు చేశారు. ఎవరినీ లోపలికి అనుమతించ లేదు. ఆ మిల్లు యజమానుల బ్యాంకు అకౌంట్లు, లాకర్లను కూడా పరిశీలించినట్లు తెలిసింది. అసెంబ్లీ ఎన్నికల ముందు కాటన్ మిల్లులో ఐటీ అధికారులు సోదాలు నిర్వహించడం పట్ల జమ్మికుంట పట్టణంలో చర్చనీయాంశమైంది. ఐటీ అధికారులు రావడానికి ఎవరు ఫిర్యాదు చేశారో తెలియరాలేదు. బ్యాంకు నుండి డబ్బులను ఎక్కువ మొత్తంలో డ్రా చేశారా.. లేక వారికి పడని వ్యాపారులే ఫిర్యాదు చేశారా, వ్యాపారుల వద్ద రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు డబ్బులు ఏమైనా నిల్వ పెట్టినట్లు సమాచారం ఉందా లేక ఏదైనా రాజకీయ పార్టీకి సంబంధించిన వ్యక్తులు చేయిస్తున్నారా అనే విషయంలో ఇంకా స్పష్టత రాలేదు. సాయంత్రం వరకు సోదాలు కొనసాగాయి.

తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన కాంగ్రెస్

హామీలు విస్మరించిన బీజేపీ, బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలి

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్



జమ్మికుంట : ప్రచార సభలో మాట్లాడుతున్న వొడితల ప్రణవ్



హుజురాబాద్ : మహిళలను ఓట్లు అభ్యర్థిస్తున్న వొడితల ప్రణవ్

నవతెలంగాణ - జమ్మికుంట/ హుజురాబాద్

నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన పార్టీ కాంగ్రెస్ అని ఆ పార్టీ హుజురాబాద్ అభ్యర్థి వొడితల ప్రణవ్ అన్నారు. మంగళవారం జమ్మికుంట మండలంలో మాచనపల్లి, అబాది జమ్మికుంట, జగ్గయ్యపల్లి, పెద్దంపల్లి, కేశవపూర్ గ్రామాల్లో, హుజురాబాద్ మునిసిపాలిటీ పరిధిలోని దమ్మక్కపేట, ఇప్పల్ నర్సింగాపూర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే భవిష్యత్తు బాగుంటుందని అన్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజులకు హామీల అమలు చేస్తామని అన్నారు. హామీలు విస్మరించిన బీఆర్ఎస్, బీజేపీలకు ప్రజలు ఎన్నికల్లో బుద్ధిచెప్పాలని కోరారు. పక్క రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని, అక్కడ 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, కర్నాటక రాష్ట్రంలో 62 లక్షల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదని హామీలన్నీ అమలు చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోను కాపీచేసి పింఛన్లు పెంచేస్తామని బీఆర్ఎస్ చెప్తుందని, ఉన్న పింఛన్లు సమయానికి ఇవ్వడం లేదు కానీ కొత్త పింఛన్లు ఇస్తామని హామీ ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. పదేండ్లుగా తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ 400రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. యువకులు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు సరైన వసతులు లేవని, తనను గెలిపిస్తే హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో డిజిటల్ లైబ్రరీలతోపాటు స్టడీ సెంటర్లను ఏర్పాటు చేసి విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తానని హామీ ఇచ్చారు. వేయికోట్ల నిధులతో హుజురాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని మాటలు చెబుతున్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ఎవరు ఆపారని అన్నారు. రెండు దశాబ్దాలుగా ప్రజలు ఈటల రాజేందర్‌ను గెలిపిసు వస్తున్నారని, ఈ నియోజకవర్గ ప్రజలను కాదని గజ్వేల్‌లో పోటీ చేస్తున్నారని తెలిపారు. గజ్వేల్‌కు వెళ్లి గజ్వేల్ ముద్దుబిడ్డనని, హుజురాబాద్‌కు వచ్చి హుజురాబాద్ బిడ్డనని చెప్తున్నాడని అన్నారు. ఏడుసార్లు అవకాశం ఇచ్చినప్పటికీ ఈ నియోజకవర్గాన్ని ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. కనీసం తన సొంత మండలమైన కమలాపూర్ మండలంలోని ఉప్పల్ రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణాన్ని సైతం పూర్తి చేయలేని పరిస్థితిలో ఈటల రాజేందర్ ఉన్నారని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటేనని ఆరోపించారు. బీజేపీకి ఓటువేస్తే బీఆర్ఎస్‌కు వేసినట్టేనని, బీఆర్ఎస్‌కు వేస్తే బీజేపీకి వేసినట్లేనని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో గెలిచేది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. వ్యాపారులకు అండగా ఉంటూ వారి అభివృద్ధితోపాటు హుజూరాబాద్‌ను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రచారంలో ఆయనవెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పత్తి కృష్ణారెడ్డి, తుమ్మేటి సమ్మిరెడ్డి, అరికాల వీరేశలింగం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగురి సదయ్య, పట్టణ అధ్యక్షుడు కసుబోసుల వెంకన్న, అధికార ప్రతినిధి సొల్లు బాబు, మాజీ సర్పంచ్ స్వామిరెడ్డి, పర్లపల్లి నాగరాజు, వేముల పుష్పలత, స్వామిరెడ్డి, రేణుక శివకుమార్ పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేల సత్పతి



మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి

నవతెలంగాణ - హుజురాబాద్/ తిమ్మాపూర్

పోలింగ్ కేంద్రంలో నిర్వర్తించే ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. మంగళవారం హుజురాబాద్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, తిమ్మాపూర్ మండల కేంద్రంలోని జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాలలో పిఓ, ఎపిఓలకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి జిల్లా ఎన్నికల అధికారి హాజరై శిక్షణలో పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలింగ్ కేంద్రంలో పనిచేసే సిబ్బందికి టెండర్ ఓటు, పోల్ ఓట్‌పై కచ్చితమైన అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఓటును వినియోగించుకోవడానికి పోలింగ్ కేంద్రానికి వచ్చే ఓటరుకు ఎపిక్ కార్డు లేకపోయినా ఎన్నికల సంఘం గుర్తించిన 12 రకాల ఫొటో గుర్తింపు కార్డులలో ఎదైన ఒకదానిని చిరునామాతో సంబంధం లేకుండా అనుమతించి ఓటును సద్వినియోగించుకునేలా చూడాలన్నారు. మైనారిటీ మహిళా ఓటర్లను గుర్తించడానికి పోలింగ్ కేంద్రంలో విధులు నిర్వర్తించే మహిళా సిబ్బంది ద్వారా ధృవీకరించుకోవాలని, పోలింగ్ రోజున ఏమైనా సమస్యలు ఎదురైతే వెంటనే సెక్టోరల్ అధికారి దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ఓటరు పోలింగ్ కేంద్రంలోని ప్రవేశించినప్పటి నుండి తన ఓటును సద్వినియోగం చేసుకొని తిరిగి వెళ్లే వరకు ప్రతి ఒక్కరు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని, ఏ పోలింగ్ కేంద్రంలో కూడా ఒక్క ఓటు కూడా దుర్వినియోగం కాకుండా బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. పోలింగ్ రోజు నిర్వర్తించాల్సిన బాధ్యతలపై శిక్షణ ఎంత ఉన్నా కచ్చితమైన నిబంధనలను పాటించి విజయవంతం చేసినప్పుడే ఆ విధులకు సార్ధకత లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ రిటర్నింగ్ అధికారి, ఆర్డిఓ ఎస్.రాజు, నోడల్ అధికారి పద్మావతి, హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ సమయ్య, కళాశాల ప్రిన్సిపాల్ నిర్మల, శంకరపట్నం తహసీల్దార్ తదితరలు పాల్గొన్నారు.

రవిశంకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి

బీఆర్ఎస్ నాయకుడు నాగి శేఖర్



మాట్లాడుతున్న నాగి శేఖర్

నవతెలంగాణ - చొప్పదండి

స్థానికుడైన సుంకె రవిశంకర్‌ను చొప్పదండి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకుడు నాగి శేఖర్ కోరారు. చొప్పదండిలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ నియోజకవర్గంలో రవిశంకర్ చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలన్నారు. ప్రతిపక్షాలను నమ్మి మోసపోవద్దన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, బీఆర్ఎస్‌వై నియోజకవర్గం ఇన్‌చార్జి అజయ్ కుమార్‌గౌడ్, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్దెల్లి అనిల్ కుమార్, నరేష్ రావణ్, శివ పాల్గొన్నారు.